కాఫీ పంటకు గిట్టుబాటు ధర వచ్చేలా కృషి



పాడేరు రూరల్: కాఫీ పంటకు గిట్టుబాటు ధర వచ్చేలా కృషిచేస్తానని అరకు ఎంపీ, కేంద్ర కాఫీ బోర్డు సభ్యురాలు గొడ్డేటి మాధవి తెలిపారు. జిల్లా కేంద్రంలోని మినుములూరు కాఫీ కార్యాలయాన్ని బుధవారం ఆమె సందర్శించారు. కాఫీ బోర్డు డీడీ గోష్, ఏడీ అశోక్ తదితరులు ఎంపీకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన్యం కాఫీకి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం సంతోషకరమని తెలిపారు. గిట్టుబాటు ధరలేకపోవడంతో కాఫీ రైతులు ఆవేదన చెందుతున్నారని చెప్పారు. గిట్టుబాటు ధర వచ్చేలా కృషిచేస్తానని, దళారుల చేతిలో గిరి రైతులు మోసపోకుండా చర్యలు చేపడతానని ఆమె తెలిపారు.

'ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్'కు 50 మంది గిరిజనులు

బీచ్‌రోడ్డు (విశాఖ తూర్పు): అహ్మదాబాద్‌లో ఈ నెల 15వ తేదీన జరగనున్న 14వ ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్‌కు 50 మంది గిరిజనుల బృందం వెళ్లనుందని ఎన్‌వైకే ప్రతినిధి మహేశ్వరరావు తెలిపారు. బీచ్‌రోడ్డులో గురువారం యూత్ ర్యాలీ ఉంటుందని, అనంతరం ఈ బృందం బయల్దేరుతుందని పేర్కొన్నారు. ఈ నెల 25వ తేదీ వరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

న్యూస్‌రీల్

సైన్స్ ఉపాధ్యాయులకు ఓరియంటేషన్ తరగతులు

పాడేరు రూరల్: జిల్లాలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న సైన్స్ ఉపాధ్యాయులకు ఆరోగ్యం, పర్యావరణంపై ఈ నెల 13,14 తేదీల్లో డివిజన్ స్థాయిలో ఓరియంటేషన్ తరగతులు నిర్వహించనున్నట్టు జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ పి.రమేష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 13న చింతవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చింతపల్లి, జీకే వీధి, కొయ్యూరు మండలాలకు చెందిన సైన్సు ఉపాధ్యాయులకు, 14న పాడేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాడేరు, జి.మాడుగుల, ముంచంగిపుట్టు, అరకులోయ, హుకుంపేట, పెదబయలు, డుంబ్రిగుడ, అనంతగిరి మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు ఈ తరగతులు నిర్వహించనున్నట్టు తెలిపారు. సైన్స్ ఉపాధ్యాయులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు.

రక్తదానంతో ప్రాణదానం

- ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో అభిషేక్



రక్తదానం చేస్తున్న ఎంపీడీవో సాయి నవీన్, గ్రామ సచివాలయ సిబ్బందిని అభినందిస్తున్న ఇన్‌చార్జి పీవో అభిషేక్

పాడేరురూరల్: ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని దానం చేయడం మహా భాగ్యమని, రక్తదానం ప్రాణదానంతో సమానమని పాడేరు సబ్ కలెక్టర్, ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో వి.అభిషేక్ అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కాఫీ హౌస్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17ఏళ్లు నిండిన ఆరోగ్యవంతులైన ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయవచ్చన్నారు. ఒకసారి రక్తదానం చేసిన వారు కొంతకాలం తర్వాత మళ్లీ రక్తదానం చేయవచ్చాన్నారు. ఈ శిబిరంలో రక్తదానం చేసిన పాడేరు ఎంపీడీవో సాయి నవీన్‌తో పాటు పలువురు గ్రామ సచివాలయ ఉద్యోగులను ఆయన అభినందించారు. పాడేరు ఇన్‌చార్జి తహసీల్దార్ వంజంగి త్రినాథ నాయుడు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఎస్. గంగరాజు, కార్యదర్శి ఈశ్వర్‌రావు, కోశాధికారి అప్పలరాజు, జిల్లా కో ఆర్డినేటర్ ఈశ్వర్‌రావు, సభ్యులు పల్టాసింగి సూర్యారావు, లోహితాస్, డాక్టర్ కె.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

భాషా వలంటీర్ల సమస్యల పరిష్కారానికి కృషి

- కలెక్టర్ సుమిత్ కుమార్



భాషా వలంటీర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్

సాక్షి,పాడేరు: భాషా వలంటీర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ సుమిత్ కుమార్ హామీ ఇచ్చారు. తమ ఉద్యోగాలు రెన్యువల్ చేయాలని భాషా వలంటీర్లు పాడేరు ఐటీడీఏ ఎదుట చేపట్టిన రిలే దీక్ష శిబిరాన్ని బుధవారం ఆయన సందర్శించి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పీవోలు ప్రభుత్వానికి రాసిన లేఖల ప్రతులను కలెక్టర్ వారికి చూపించారు. నిధులు విడుదలైన వెంటనే పెండింగ్ వేతనాలను వలంటీర్ల ఖాతాల్లో జమచేస్తామని కలెక్టర్ తెలిపారు.

సికింద్రాబాద్ స్పెషల్‌కు మరో థర్డ్ ఏసీ కోచ్

తాటిచెట్లపాలెం(విశాఖ ఉత్తర): విశాఖపట్నం-సికింద్రాబాద్ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ (08579/08580)కు మరో థర్డ్ ఏసీ కోచ్‌ను బుధవారం నుంచి జతచేస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డీసీఎం త్రిపాఠి తెలిపారు. అలాగే పలు రైళ్లు మారనున్న కోచ్‌లతో రాకపోకలు సాగించనున్నాయి. విశాఖపట్నం-దుర్గ్(18530/ 18529) ఎక్స్‌ప్రెస్ ఈనెల 15వ తేదీ నుంచి.. తిరుగు ప్రయాణంలో ఈనెల 16వ తేదీ నుంచి 1-సెకండ్ ఏసీ, 2-థర్డ్ ఏసీ, 5-స్లీపర్‌క్లాస్, 2-జనరల్ సెకండ్ క్లాస్, 2-సెకండ్ క్లాస్ కమ్ లగేజీ / దివ్యాంగ కోచ్‌లతో నడవనున్నాయి. విశాఖపట్నం-కిరండూల్(18514/18513) ఎక్స్‌ప్రెస్ ఈనెల 17వ తేదీ నుంచి.. తిరుగు ప్రయాణంలో ఈనెల 18వ తేదీ నుంచి 1-సెకండ్ ఏసీ, 2-థర్డ్ ఏసీ, 5-స్లీపర్‌క్లాస్, 2-జనరల్ సెకండ్ క్లాస్, 2-సెకండ్ క్లాస్ కమ్ లగేజీ/దివ్యాంగ కోచ్‌లతో నడవనున్నాయి.

సమర్థంగా వ్యాధుల కట్టడి

- ఎపిడమిక్ సీజన్‌లో మరణాల నియంత్రణ
- వైద్యారోగ్య కార్యక్రమాల విస్తృతితో సత్ఫలితాలు
- ఇంటింటా వైద్యసేవలతో సకాలంలో చికిత్స
- పుష్కలంగా మందులు..
- అదుపులో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ జ్వరాలు



పాడేరు మండలం గడ్డివలసలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న సిబ్బంది



మత్స్యగెడ్డ అవల గ్రామాల్లో వైద్య సేవలందించేందుకు నాటు పడవలో ప్రయాణిస్తున్న వైద్యసిబ్బంది

సాక్షి,పాడేరు : ఎపిడమిక్ సీజన్‌లో ప్రభుత్వం తీసుకున్న చర్యలు సత్ఫలితాలిచ్చాయి. పెద్ద ఎత్తున వైద్యఆరోగ్య కార్యక్రమాలు, ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచడంతో మరణాలను నివారించగలిగారు. ఏజెన్సీలో ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు ఎపిడమిక్ సీజన్‌గా ప్రభుత్వం పరిగణిస్తుంది. ఈ సీజన్‌లో మలేరియా, డయేరియా, జ్వరాలు విజృంభించి పెద్ద ఎత్తున మరణాలు సంభవించేవి. వీటికి ఈ ఏడాది ఆంత్రాక్స్ కూడా తోడైంది. అయినా సీఎం జగన్‌మోహన్ రెడ్డితో పాటు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడుదల రజిని, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు వీడియో కాన్ఫరెన్స్‌లు నిర్వహించి జిల్లా అధికారులను అప్రమత్తం చేస్తూ తగిన సూచనలు, ఆదేశాలివ్వడంతో ఎపిడమిక్‌ను సమర్థంగా ఎదుర్కోగలిగారు. ఈ సీజన్‌లో పీవీ మలేరియా కేసుల 36, పీఎఫ్ మలేరియా కేసులు 664, డెంగ్యూ కేసులు 53 నమోదయ్యాయి. 4,13,087 రక్త పరీక్షలు, నిర్వహించడంతో పాటు ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేయడంతో మరణాలు నివారించగలిగారు. ఈ ఏడాది జనవరి నుంచే ఏజెన్సీలో వైద్య ఆరోగ్య కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేపట్టారు. కొత్తగా అల్లూరి సీతారామరాజు జిల్లా ఆవిర్భవించిన తర్వాత రంపచోడవరం, పాడేరు, చింతూరు ఐటీడీఏల పరిధిలో వైద్య ఆరోగ్య కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేశారు. మలేరియా, డెంగ్యూ, ఇతర జ్వరపీడితులకు సత్వర వైద్యసేవలు అందుబాటులో రావడంతో వారంతా వేగంగా కోలుకున్నారు. పాడేరు జిల్లా ఆస్పత్రితో పాటు ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో కూడా వైద్య సేవలతో పాటు నాణ్యమైన పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు.

ఇంటింటా వైద్య సేవలు

జిల్లాలోని 22 మండలాల్లో 62 పీహెచ్‌సీల పరిధిలోని 3,315 గ్రామాల్లో ఏప్రిల్ నెల నుంచి ఇంటింటికీ వెళ్లి సిబ్బంది వైద్య సేవలు అందిస్తున్నారు. ముందస్తుగానే దోమల నివారణ కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టడంతో మలేరియా జ్వరాల తీవ్రత బాగా తగ్గుముఖం పట్టింది. వరదల కారణంగా ముంపు గ్రామాలైన చింతూరు, కూనవరం, వీఆర్‌పురం, ఎటపాక మండలాల్లో డెంగ్యూ జ్వరాల తీవ్రత ఉన్నప్పటికీ సకాలంలో స్పందించి మెరుగైన వైద్య సేవలను కల్పించి, మరణాలు లేకుండా చూడగలిగారు. కలెక్టర్ సుమిత్ కుమార్, పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటీడీఏ పీవోలు వైద్య బృందాలతో నిరంతరం సమీక్షలు జరపడం మరింత మేలు చేసింది. మరో 20రోజుల్లో ఎపిడమిక్ సీజన్ ముగియనుంది.

జిల్లాలో మండలాలు, ఆస్పత్రుల వివరాలు	
మండలాలు	22
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు	62
ఉప ఆరోగ్య కేంద్రాలు	352
కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు	05
ఏరియా ఆస్పత్రులు	03
జిల్లా ఆస్పత్రి	01
మలేరియా సబ్ యూనిట్లు	18
జనాభా	10.24 లక్షలు

మందులు పుష్కలం

సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తుగానే అన్ని ఆస్పత్రుల్లో మందులను అందుబాటులో ఉంచారు. పాడేరు జిల్లా ఆస్పత్రి, రంపచోడవరం, చింతూరు, అరకులోయ ఏరియా ఆస్పత్రులు, మరో ఐదు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, 62 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు పుష్కలంగా ఉండడంతో వైద్య బృందాలు గిరిజనులకు సత్వర వైద్య సేవలు కల్పించాయి. పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండడంతో ఆశా కార్యకర్తలు తమకు కేటాయించిన గ్రామాల్లో అన్ని రకాల మందులు పంపిణీ చేయగలిగారు. మలేరియా, ఇతర రక్త పరీక్షలకు సంబంధించి ఆర్‌డీ కిట్లను కూడా పెద్ద మొత్తంలో ఉపయోగించారు. అత్యవసర వైద్య సేవలు కూడా ఏజెన్సీలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో అందుబాటులో రావడంతో కాకినాడ, విశాఖపట్నం ఆస్పత్రులకు అత్యవసర రోగులను తరలించే పరిస్థితి కూడా ఈ ఏడాది తగ్గుముఖం పట్టింది.

వైద్య బృందాల కృషితో మెరుగైన వైద్య సేవలు



సీజనల్ వ్యాధుల నివారణకు జిల్లా వ్యాప్తంగా వైద్య బృందాలు ఎంతో శ్రమించాయి. ప్రణాళిక ప్రకారం వైద్య శిబిరాలు నిర్వహించాం. వైద్య, రక్త పరీక్షలు సత్వరమే జరగడంతో వ్యాధి నిర్ధారణ జరిగి మెరుగైన వైద్య సేవలు అందాయి. దీంతో ప్రాణనష్టం జరగలేదు. వరదల సమయంలో కూడా ముంపు గ్రామాల్లో వైద్య ఆరోగ్య కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాం. ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం వైద్య ఆరోగ్య కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టింది.

– డాక్టర్ బి.సుజాత, డీఎంహెచ్‌వో

అవకాశాలు అందిపుచ్చుకోవాలి

- కలెక్టర్ సుమిత్ కుమార్
- టాటా టెక్నాలజీ సంస్థకు 61 మంది ఎంపిక



కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ సుమిత్ కుమార్, ఎస్పీ సతీష్‌కుమార్

పాడేరు రూరల్: గిరిజన యువత అవకాశాలను అందిపుచ్చుకోవాలని కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా స్థానిక మోదకొండమ్మ తల్లి కల్యాణ మండపంలో బుధవారం ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. టాటా టెక్నాలజీ సంస్థలో టెక్నికల్ అసిస్టెంట్ల నియామకాలకు సంబంధించిన పోస్టర్లు,బ్యానర్లు, కరపత్రలను ఆవిష్కరించారు. ఉద్యోగ నియామక ప్రక్రియకు హాజరైన 185 మందిలో 61 మందికి టాటా టెక్నాలజీ సంస్థలో టెక్నికల్ అసిస్టెంట్లుగా పనిచేసేందుకు ఎంపిక చేసి, నియామక పత్రాలు అందించారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వపరంగా ప్రోత్సహించేందుకు, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు.అవకాశాలకు కొదవలేదని, ప్రయత్న లోపం లేకుండా కృషి చేస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని తెలిపారు. ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్ మాట్లాడుతూ గిరిజన యువతీయువకులకు పోలీసుశాఖ ద్వారా స్వయం ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పనే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. సరైన మార్గదర్శకం,నైపుణ్యం లేక గిరిజన యువతీయువకులు గ్రామాల్లోనే ఉండిపోతున్నారని చెప్పారు. గిరిజన యువతకు ఉపాధి కల్పించి, ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో పోలీసుశాఖ పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు సీఐ సుధాకర్,ఎస్‌ఐలు,పలు మండలాలకు చెందిన యువతీయువకులు పాల్గొన్నారు.

వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం పెద్ద పీట

- అనుబంధ రంగాలకు రూ.83 వేల కోట్ల కేటాయింపు
- రైతుల ఆర్థికాభివృద్ధే సీఎం జగన్ లక్ష్యం
- రైతు భరోసాకు రూ.25వేల కోట్ల చెల్లింపు
- రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి



సమావేశానికి హాజరైన అధికారులు,గిరిజన రైతులు



మాట్లాడుతున్న రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం.వి.నాగిరెడ్డి

సాక్షి,పాడేరు: ఏజెన్సీతో పాటు రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని, రైతుల ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న లక్ష్యంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎం.వి.నాగిరెడ్డి తెలిపారు. వ్యవసాయాభివృద్ధిపై ప్రజాప్రతినిధులు, అధికారులు, గిరిజన రైతులతో స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ముఖాముఖి కార్యక్రమంతో అందరి అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయానుబంధ రంగాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.83వేల కోట్లు కేటాయించినట్టు చెప్పారు. రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా అమలుజేస్తున్న ప్రభుత్వం రైతులకు రూ.25వేల కోట్లు చెల్లించినట్టు చెప్పారు. రైతు భరోసా కేంద్రాలు, సచివాలయ వ్యవస్థ, గ్రామ వలంటీర్ల వ్యవస్థల ద్వారా ప్రజలకు ఇంటి వద్దే ప్రభుత్వ పథకాలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ-క్రాప్ నమోదుపై విదేశాల్లోనూ చర్చ జరుగుతోందన్నారు. గిరిజన ప్రాంతాల్లో వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపడుతున్నామని, కాఫీ సాగును ఉపాధి హామీ పథకంతో అనుసంధానం చేసే విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పసుపు కొనుగోలు చేస్తోందని చెప్పారు. సీఎం ఆదేశాల మేరకే అన్ని జిల్లాల్లో పర్యటిస్తున్నట్టు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో గిరిజన రైతులు వ్యవసాయాభివృద్ధికి సంబంధించి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్‌పర్సన్ సీహెచ్.అనిత, డీసీఎంఎస్ చైర్‌పర్సన్ చిన్నతల్లి, ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో అభిషేక్, జిల్లా వ్యవసాయాధికారి నందు,జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షురాలు సరస్వతి,వ్యవసాయ మిషన్ సభ్యులు జె.రామారావు,అన్ని మండలాల వ్యవసాయ,ఉద్యానవన,కాఫీ విభాగం అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

శీతల గిడ్డంగులు ఏర్పాటు చేయాలి



వ్యవసాయ,ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలి. శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయాలి. నిమ్మగడ్డి సాగును ప్రోత్సహించాలి. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

– గొడ్డేటి మాధవి, ఎంపీ, అరకు

రైతులకు బ్యాంకుల ద్వారా రుణాలు



గిరిజన రైతులకు బ్యాంకుల ద్వారా రుణాల పంపిణీకి చర్యలు తీసుకున్నాం.వ్యవసాయాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నాం.పంట రుణాల పంపిణీకి అన్ని బ్యాంకులతో మాట్లాడాలని లీడ్ బ్యాంక్ మేనేజర్‌ను ఆదేశించాం.వ్యవసాయాభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నాం.వ్యవసాయ ప్రాధాన్యత భవన నిర్మాణాలు చురుగ్గా జరుగుతున్నాయి.

– సుమిత్ కుమార్, కలెక్టర్

సబ్సిడీపై పాడి పశువుల పంపిణీ



గిరిజన ప్రాంతాల్లో పాడి పరిశ్రమ అభివృద్ధి లక్ష్యంగా గిరిజన రైతులకు రాయితీపై పాడి పశువులను పంపిణీ చేయాలి. వరి,రాజ్మా విత్తనాలను 90శాతం సబ్సిడీపై ప్రభుత్వం పంపిణీ చేసి ఎంతో మేలు చేసింది. మరిన్ని రకాల విత్తనాలు అందుబాటులోకి తేవాలి.

– జల్లిపల్లి సుభద్ర, జెడ్పీ చైర్‌పర్సన్

ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పాలి



గిరిజన రైతులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు నెలకొల్పాలి. కాఫీతో పాటు మిరియాల సాగును ప్రోత్సహించి,స్థానికంగా మిరియాల పౌడర్,ఆయిల్ తీత యూనిట్లు ఏర్పాటు చేయాలి. ఉద్యానవన పంటల సాగును ప్రోత్సహించాలి

– కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి,ఎమ్మెల్యే, పాడేరు

వ్యవసాయ ఆధారిత పరిశ్రమలతో ఉపాధి



పాడేరు,అరకులోయ ప్రాంతాల్లో వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.శీతల గిడ్డంగుల ఏర్పాటుతో గిరిజన రైతులకు గిట్టుబాటు ధరలు లభించి, మేలు జరుగుతుంది.

– చెట్టి పాల్గుణ, ఎమ్మెల్యే, అరకులోయ

కాఫీ రైతులకు జీసీసీ రుణాలు



కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతులకు జీసీసీ అన్ని విధాల సహకరిస్తుంది. రూ.63 లక్షల రుణాలను పంపిణీ చేస్తున్నాం.పసుపును జీసీసీ కొనుగోలు చేసింది.గిరిజన అటవీ,వ్యవసాయ ఉత్పత్తులను గిట్టుబాటు ధరతో కొనుగోలు చేస్తున్నాం.

– డాక్టర్ స్వాతిరాణి, జీసీసీ చైర్‌పర్సన్

రూ.36 కోట్లతో వ్యవసాయ యంత్ర పరికరాలు



గిరిజన రైతులకు రూ.36కోట్ల విలువ చేసే వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీ చేశాం.ట్రైకార్ సంస్థ ద్వారా రైతులకు మేలు చేసే కార్యక్రమాలు చేపడుతున్నాం.రైతులంతా అధునిక వ్యవసాయ పద్ధతులను అలవర్చుకోవాలి

– సతక బుల్లిబాబు, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్

అంగన్‌వాడీల్లో నాణ్యమైన పౌష్టికాహారం

ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్‌ప్రతాప్ రెడ్డి



అంగన్‌వాడీ కేంద్రంలోని పౌష్టికాహారంపై ఆరా తీస్తున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్‌ప్రతాప్ రెడ్డి

అనంతగిరి: అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్‌రెడ్డి ఆదేశించారు. మండలంలోని పలు ప్రాంతాల్లో బుధవారం ఆయన పర్యటించారు. ముందుగా చిలకలగెడ్డ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలురు పాఠశాలలో వంటశాల, తరగతి గదులను పరిశీలించారు. మెనూపై ఆరా తీశారు. కాశీపట్నంలో జీసీసీ గొడౌన్‌ను తనిఖీచేసి, డిపోల ద్వారా కార్డుదారులకు సరఫరా చేస్తున్న సరకుల నాణ్యతను పరిశీలించారు. చీడివలస అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అందజేస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. కొత్తూరు కేజీబీవీ పాఠశాలలో అమలవుతున్న మెనూపై విద్యార్థినులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద పథకాన్ని పక్కగా అమలు చేయాలన్నారు. సరకుల్లో నాణ్యతాప్రమాణాలను పాటించాలని సూచించారు. అనంతరం బొర్రాగుహలను సందర్శించారు. సహజసిద్ధంగా ఏర్పడిన గుహల అందాలు అద్భుతమన్నారు. ఫుడ్ కమిషన్ డీడీ సురేష్, పీఎస్ఎస్‌వో చైర్మన్ శ్రీనివాస్, కోటేశ్వరరావు, తహసీల్దార్ రాంబాయి, ఎంపీడీవో శ్రీహర్షిత్, జీసీసీ మేనేజర్ దుర్గాప్రసాద్, ఐసీడీఎస్‌పీవో సంతోషికుమారి, ఎంఈవో వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

డీఆర్ డిపో పరిశీలన

అరకులోయ రూరల్: మండలంలోని సుంకరమెట్ట డీఆర్ డిపోను ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్‌ప్రతాప్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. అనంతరం కొత్తబలుగుడ ఆశ్రమ బాలికల పాఠశాలను తనిఖీ చేసి, మెనూపై ఆరా తీశారు. డీఈవో రమేష్, ఎంఈవో భారతీరత్నం తదితరులు పాల్గొన్నారు. డీఆర్ డిపోలు, జీసీసీ కార్యాలయం, రవ్వలగూడ ఆశ్రమ పాఠశాలను గురువారం ఫుడ్ కమిషన్ చైర్మన్ తనిఖీ చేస్తారని తహసీల్దార్ వేణుగోపాల్ తెలిపారు.

జాబ్‌కార్డుదారులందరికీ ఉపాధి

- డ్వామా పీడీ రమేష్ రామన్



మాట్లాడుతున్న డ్వామా పీడీ రమేష్ రామన్

ముంచంగిపుట్టు: జాబ్ కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి ఉపాధి కల్పించాలని డ్వామా పీడీ రమేష్ రామన్ ఆదేశించారు. మండలంలోని వనభసింగి పంచాయతీ కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం ఆయన పరిశీలించారు. వేతనదారులతో మాట్లాడి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ముంచంగిపుట్టు ఉపాధి హామీ కార్యాలయాన్ని సందర్శించి, రికార్డులను పరిశీలించారు. ముంచంగిపుట్టు,పెదబయలు మండలాల ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. పంచాయతీలా వారీగా ఉన్న జాబ్ కార్డులు, కల్పించిన పనులు తదితర వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్నవారికి వంద రోజులు, ఆర్‌వోఎఫ్ఆర్ పట్టా ఉన్నవారికి 150 రోజుల ఉపాధి పనులు కల్పించాలని తెలిపారు. రోజు కూలీ రూ. 257 తగ్గకుండా చూడాలని చెప్పారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కల్పించాల్సిన పనులపై గ్రామ సభలను నిర్వహించి, తీర్మానాలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో పాడేరు క్లస్టర్ ఏపీడీ జె.గిరిబాబు, ఎంపీడీవోలు కిరణ్‌కుమార్, వికిల్స్,ఏపీవోలు సూరిబాబు,ఎల్ఎన్‌మూర్తి, ఈసీ సింహాచలం, ఉద్యానవన అధికారి కృష్ణమూర్తి,బీఎఫ్‌టీ కేజియా తదితరులు పాల్గొన్నారు.

ఐదు చోరీ కేసుల్లో నిందితుడి అరెస్ట్

రూ.52 వేల నగదు, మూడున్నర తులాల బంగారం స్వాధీనం


క్రైం విభాగం హెచ్‌సీలకు నగదు రివార్డు అందజేస్తున్న సీఐ సుధాకర్, ఎస్‌ఐ లక్ష్మణరావు


పట్టుబడిన నిందితుడు, చోరీ సొత్తుతో పాడేరు సీఐ, ఎస్‌ఐ, ఇతర సిబ్బంది

సాక్షి, పాడేరు: పాడేరు, హుకుంపేట మండలాల్లో నివాసాల్లో గత ఏడాది నుంచి జరిగిన ఐదు చోరీ కేసుల్లో నిందితుడిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. నిందితుడి నుంచి రూ.52 వేల నగదు, మూడున్నర తులాల బంగారం వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. పాడేరులోని పలు బంగారం షాపుల్లో చోరీ సొత్తును విక్రయించడానికి సిద్ధపడుతున్న కాకర రవికుమార్ (24)ను బుధవారం అరెస్ట్ చేసినట్టు పాడేరు సీఐ సుధాకర్ విలేకరులకు తెలిపారు. మైదాన ప్రాంతంలోని ఎం.కోడూరు గ్రామానికి చెందిన కాకర రవికుమార్ జూదం, మద్యానికి బానిసై దొంగతనాలకు అలవాటు పడ్డాడు. పాడేరుకు సమీపంలోని చింతలవీధిలో ఓ అద్దె ఇంట్లో నివాసం ఉంటున్న రవికుమార్ పలు చోరీ కేసుల్లో నిందితుడని సీఐ తెలిపారు.

ఇవీ చోరీ కేసులు...

2021 సెప్టెంబర్ మొదటి వారంలో పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఓ మహిళ పర్సులో రూ.23 వేల నగదు చోరీ, ఈ ఏడాది మార్చి మూడో వారంలో పాడేరులోని మసీదు వెనుక ఉన్న ఓ ఇంటిలో రూ.లక్షా 50వేల నగదు, సుమారు 2తులాల బంగారం వస్తువులు, ఇదే నెల నాలుగో వారంలో చింతలవీధి పంచాయతీ బీమసింగిలో ఓ ఇంట్లో రెండు జతల బంగారం చెవుల దిద్దులు, మూడు చిన్న ఉంగరాలు, సుండ్రుపుట్టు గ్రామంలోని ఓ గిరిజన రైతు ఇంటిలో రూ.10వేల నగదు, రెండు పట్టాదారు పాసు పుస్తకాలు, గత నెల 24వ తేదీన హుకుంపేట మండల కేంద్రంలోని ఓ నివాసంలో జత బంగారం చెవి దిద్దులు, రూ.10వేల నగదు, ఇటీవల లోచలిపుట్టు గ్రామంలోని ఓ నివాస గృహంలో రెండు బంగారం చైన్‌లు, మట్టి హుండీని రవికుమార్ దొంగిలించాడని సీఐ తెలిపారు. నిందితుడి వద్ద నుంచి రూ.52వేల నగదు, మూడున్నర తులాల బంగారం వస్తువులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని, నిందితుడిని పాడేరు కోర్టులో హాజరుపరిచి, రిమాండ్‌కు తరలించామని సీఐ తెలిపారు.

ఎస్‌ఐ లక్ష్మణ్, పోలీసు సిబ్బందికి నగదు రివార్డు

ఐదు చోరీ కేసులను చేధించి, నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ చూపిన పాడేరు ఎస్‌ఐ లక్ష్మణ్, క్రైమ్ బ్రాంచి హెచ్‌సీలు సీహెచ్.నాగేశ్వరరావు, బి.కనకరాజు, కానిస్టేబుల్ కె.వి.ప్రసాద్‌లకు పోలీసుశాఖ నగదు రివార్డులను ప్రకటించింది. ఈ రివార్డు సొమ్మును సీఐ సుధాకర్ వారికి అందజేశారు.

37 మందిపై బైండోవర్ కేసులు


జి.మాడుగులలో బైండోవర్ కేసులు నమోదు చేసి వారికి అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ అప్పలస్వామి, ఎస్‌ఐ శ్రీనివాస్

జి.మాడుగుల : మండలంలో కూటికుండలు చివారు గ్రామ సమీపంలో రంగురాళ్లు తవ్వకాలు సాగించిన, సహకరించిన వ్యక్తులపై పోలీసులు బైండోవర్ కేసులు నమోదు చేశారు. ఇటీవల కూటికుండలు వద్ద రంగురాళ్ల తవ్వకాలు జరిపిన ప్రాంతాన్ని తహసీల్దార్, ఎస్‌ఐలు పరిశీలించారు. కూటికుండలు ప్రాంతంలో రంగురాళ్ల తవ్వకాలు చేసిన , సహకరించిన చుట్టపక్కల గల ఏడు గ్రామాలకు చెందిన 37 మంది వ్యక్తులపై బైండోవర్ కేసులు (ఐపీసీ107 సెక్షన్) నమోదు చేసినట్టు ఎస్‌ఐ శ్రీనివాస్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రంగురాళ్ల తవ్వకాలు జరిపినా, సహకరించినా చట్టపరమైన చర్యలు తప్పవని తహసీల్దార్ అప్పలస్వామి, ఎస్‌ఐ శ్రీనివాస్ హెచ్చరించారు. రంగురాళ్ల తవ్వకాల వల్ల పలు ప్రమాదాలు సంభవిస్తాయని, ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉందని వారు అన్నారు. రంగురాళ్ల అన్వేషణ వల్ల ప్రకృతి దెబ్బతిని, చెట్లు, మొక్కలు నాశనమవుతాయని వారు అవగాహన కల్పించారు.

మూడు రాజధానులతోనే అభివృద్ధి సాధ్యం

- జెడ్పీటీసీ సభ్యుడు బాలయ్య



చింతపల్లిరూరల్: పాలన వికేంద్రీకరణతో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు సమానంగా అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మూడు రాజధానుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. ఇందులో భాగంగా విశాఖను పరిపాలన రాజధానిగా ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తూ ఈ నెల 15న విశాఖపట్నంలో నిర్వహించనున్న విశాఖ గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. మండలం నలుమూల నుంచి గిరిజనులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. మూడు రాజధానులతో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

బాలుడు అదృశ్యంపై ఫిర్యాదు


చిప్పాడ సిద్ధి భగవాన్ (ఫైల్)

దేవరాపల్లి : మండల కేంద్రం దేవరాపల్లికి చెందిన చిప్పాడ సిద్ధి భగవాన్ (15) అనే బాలుడు అదృశ్యమైనట్టు ఫిర్యాదు అందిందని దేవరాపల్లి ఎస్‌ఐ డి.నాగేంద్ర తెలిపారు. పదో తరగతి చదువుతున్న తమ కుమారుడు ఈ నెల 11వ తేదీ సాయంత్రం నుంచి కనిపించడం లేదని బాలుడి తల్లి చిప్పాడ సంధ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు. ఈ బాలుడి ఆచూకీ తెలిసిన వారు వెంటనే పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని ఆయన కోరారు.

కరెంటు తీగలే మృత్యుపాశమై..

- విద్యుత్ షాక్‌తో బాలుడి మృతి
- మోసయ్యపేటలో విషాదం


మృతి చెందిన బాలుడు

అచ్యుతాపురం(అనకాపల్లి) : అచ్యుతాపురం మండలంలో విషాదం చోటు చేసుకుంది. మండలంలోని కొత్త మోసయ్యపేటకు చెందిన బాలుడు ఆడుకుంటూ కరెంటు తీగలు తగలడంతో విద్యుత్ షాక్ గురై మృతి చెందాడు. పంచదార్ల అప్పలరాజు కుమారుడైన సింహాద్రి (8) ఇంటి మేడపై ఆడుకునేందుకు బుధవారం సాయంత్రం వెళ్లాడు. అప్పటికే సర్వీసు వైర్లు మేడపై పడి ఉన్నాయి. ఇది తెలియని బాలుడు కరెంట్ తీగలకు తగలడంతో ఒక వైపు కాలిపోయింది. కాలి ఎముకలు మాత్రమే కనిపించేంతగా కాలిపోయింది. బాలుని మృతితో ఆ ప్రాంతంలోని వారంతా తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ అక్కడికి వచ్చిన విద్యుత్ శాఖ అధికారులపై మండిపడ్డారు. మోసయ్యపేటలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సింహాద్రి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ పంచదార్ల పైడిరాజు కోరారు.

కాలువలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం


గాంధీప్రసాద్ రెడ్డి (ఫైల్)

రంపచోడవరం : బైక్ అదుపు తప్పి కాలువలో పడి గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన రంపచోడవరం మండలం సుద్దగొమ్మి వద్ద మంగళవారం చోటు చేసుకుంది. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. రంపచోడవరం ఎస్టీ కాలనీకి చెందిన కత్తుల గాంధీప్రసాద్‌రెడ్డి (22) రాజమహేంద్రవరంలోని ఇసుక ర్యాంపులో పనిచేసే నిమిత్తం సోమవారం తెల్లవారుజామున బైక్‌పై బయలుదేరాడు. ఈ క్రమంలో సుద్దగొమ్మి వద్ద మలుపులో అదుపుతప్పి బైక్‌తో పాటు అతడు పక్కనే ప్రవహిస్తున్న కొండకాలువలోకి పడిపోయాడు. కాగా అతడి ఆచూకీ కోసం మంగళవారం గాలిస్తుండగా మృతదేహం కొంత దూరంలో లభ్యమైంది. ఈ సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాణసంచా దుకాణాలకు అనుమతి తప్పనిసరి

రంపచోడవరం: దీపావళి సందర్భంగా రంపచోడవరం డివిజన్ పరిధిలో బాణసంచా దుకాణాల ఏర్పాటుకు వ్యాపారులు మీ-సేవలో రూ.500 చలానా చెల్లించి లైసెన్స్ పొందాలని సబ్‌కలెక్టర్ కార్యాలయ ఏఓ సావిత్రి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత చలానాతో సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 15వ తేదీలోగా దరఖాస్తులు సమర్పిస్తేనే అనుమతులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎంపిక చేసిన స్థలంలోనే నియమ నిబంధనలు ప్రకారం దుకాణాలకు అనుమతులిస్తామన్నారు.

వ్యక్తి అరెస్టు

అనకాపల్లి టౌన్ : వృద్ధురాలి మెడలో బంగారం అపహరించిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్టు సీఐ డి.మోహనరావు చెప్పారు. ఆమంచివారి వీధికి చెందిన సుందరమహాలక్ష్మి గృహంలో పూజకు పూలు కోస్తుండగా ఆమె మెడలో మూడున్నర తులాల బంగారం అపహరించిన వ్యక్తిని విజయనగరానికి చెందిన విజయకుమార్‌గా గుర్తించినట్టు చెప్పారు. చోరీ సొత్తు స్వాధీనం చేసుకుని, కేసు దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ చెప్పారు.

ఎంపీ, ఎమ్మెల్యేల దృష్టికి మండల సమస్యలు


జి.మాడుగులలో ఎంపీ మాధవి, ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, జెడ్పీ, జీసీసీ చైర్‌పర్సన్‌లు సుభద్ర, స్వాతిరాణి

జి.మాడుగుల: మండలంలో శుభకార్యాలు, వేడుకలకు భవనం లేక ఇబ్బందులు పడుతున్నామని కళ్యాణ మండపం నిర్మించాలని కోరుతూ స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు అరకు ఎంపీ, పాడేరు ఎమ్మెల్యే, జెడ్పీ, జీసీసీ చైర్‌పర్సన్‌లకు విన్నవించారు. పాడేరు నుంచి చింతపల్లి వైపు వెళ్తున్న అరకు ఎంపీ గొడ్డేటి మాధవి, పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, జెడ్పీ, జీసీసీ చైర్ పర్సన్‌లు జల్లిపల్లి సుభద్ర, డాక్టర్ శోభా స్వాతి రాణి బుధవారం కొద్దిసేపు జి.మాడుగులలో టీ విరామం తీసుకున్నారు. ఈ సందర్భంగా పాడేరు ఏఎంసీ చైర్‌పర్సన్ గాయత్రి, వైఎస్సార్‌టీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మత్స్యరాజు తదితరులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యలను విన్నవించారు. దీనిపై స్పందించి సమస్యను టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి దృష్టికి తీసుకెళ్తామని, టీటీడీ ద్వారా కళ్యాణ మండపం నిర్మాణానికి కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. సర్పంచ్ కిముడు రాంబాబు తదితరులున్నారు.

లంపీ వ్యాధిపై విస్తృత అవగాహన


మాట్లాడుతున్న ఏడీ అశ్వత్థామ


కిలగాడలో లంపీ వ్యాధిపై రైతులకు అవగాహన కల్పిస్తున్న పశువైద్యాధికారి సౌజన్యదేవి

డుంబ్రిగుడ: మూగ జీవులకు సోకుతున్న లంపీ చర్మ వ్యాధిపై పాడి రైతులకు అవగాహన కల్పించాలని, ముందస్తుగా వ్యాక్సినేషన్ చేపట్టాలని పశు సంవర్ధక శాఖ ఏడీ అశ్వత్థామ అన్నారు. అరకులోయ, అనంతగిరి, డుంబ్రిగుడ మండలాల పశుసంవర్ధక సహాయకులతో ఆయన బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ ఒక పశువు నుంచి వేరే పశువుకు లంపీ వ్యాధి సోకుతుందన్నారు. వ్యాధి సోకిన రెండు, మూడు రోజుల్లో పశువుకు జ్వరం మొదలై, శరీరం పై రెండు నుంచి ఐదు సెంటీమీటర్ల వ్యాసార్థంతో బొబ్బలు ఏర్పడి కాళ్లకు నీరు పట్టి వాపు వస్తోందన్నారు. దీంతో పశువు ఆహారం తీసుకోకుండా నీరసిస్తోందని, ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు.

వ్యాధి సోకిన పశువును మంద నుంచి దూరంగా ఉండాలని సూచించారు. వ్యాధి లక్షణాలను రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులు లంపీ వ్యాధిపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

వ్యాక్సినేషన్‌పై ప్రత్యేక దృష్టి

ఆంధ్రా-ఒడిశా సరిహద్దు ప్రాంతం సమీపంలోని ఉన్న గ్రామాల్లోని పశువులకు లంపీ వ్యాధి నివారణకు వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయాలని సిబ్బందికి సూచించారు. విస్తృతంగా గ్రామాల్లో పశువులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమం వేగవంతం చేయాలని ఆదేశించారు. సిబ్బంది సాంబ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ముంచంగిపుట్టు: లంపి స్కిన్ వ్యాధిపై రైతులంతా అప్రమత్తంగా ఉండాలని పశు వైద్యాధికారులు ఎం .సౌజన్యదేవి, భాస్కరరావులు అన్నారు.మండలంలోని కిలగాడ పంచాయతీ కేంద్రంలో పశువైద్యాధికారి సౌజన్యదేవి ఆధ్వర్యంలో బుధవారం పశు వైద్య శిబిరాలు నిర్వహించారు.78 పశువులకు లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాలు వేశారు.లంపి స్కిన్ వ్యాధి, సంచార పశు ఆరోగ్య సేవ, పశువుల అంబులెన్స్ సేవలపై గిరిజన రైతులకు అవగాహన కల్పించారు. ముంచంగిపుట్టు పశు వైద్యాధికారి భాస్కరరావు ఆధ్వర్యంలో పెదగూడ పంచాయతీ కేంద్రంలో 56 పశువులకు లంపి స్కిన్ వ్యాధి నివారణ టీకాలు వేశారు. సిబ్బంది రాజు, రఘునాథ్, రాఘురాం, రమేష్, వెంకటరాజులు పాల్గొన్నారు.

'సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం'


సారా బట్టీలపై దాడులు నిర్వహిస్తున్న ఎస్‌ఈబీ, బీఎమ్‌పీపీ పోలీసు సిబ్బంది

- ఎస్‌ఈబీ సీఐ గణపతిబాబు


కాశీపట్నంలోని అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఈబీ, బీఎమ్‌పీపీ పోలీసులు

అనంతగిరి: సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి ఎస్‌ఈబీ సీఐ గణపతి బాబు అన్నారు. మండలంలోని కాశీపట్నం పంచాయతీ కేంద్రంలోని సారా బట్టీలపై ఎస్‌ఈబీ, బీఎమ్‌పీపీ పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. 300 లీటర్ల పులుపు ధ్వంసం చేసి, 40 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కాశీపట్నంలో సారా నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సారా, గంజాయి వల్ల కలిగే అనర్థాలను వివరించారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని హితవుపలికారు. మద్యం, గంజాయి, జూదంపై 14500 టోల్ ఫ్రీ నంబర్‌కు, అల్లూరి జిల్లా అడిషనల్ ఎస్పీ 9346912020, ఎస్‌ఈబీ 9849022153 సమాచారం అందించాలని సూచించారు. దాడుల్లో ఎస్‌ఈబీ ఎస్‌ఐ దాస్, తదితరులున్నారు.

అలరించిన 'కొత్త భూతం'


కొత్తభూతం నాటికలో ఓ సన్నివేశం

మునగపాక: మునగపాక నందీశ్వర తులసీ కళా వేదికపై బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన నాటిక ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఆర్ ఈసీఎస్ మాజీ చైర్మన్ స్వర్గీయ పెంటకోట జనరాజ్‌దాస్ జయంతి సందర్భంగా గ్రామీణ యువజన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నాటిక ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లోని కళాంజలి ఆర్ట్స్ ప్రదర్శించిన కొత్త భూతం నాటిక ఆహూతుల్ని అలరించింది. నాటికలోని పాత్రధారుల అద్భుత నటన కట్టిపడేసింది. శ్రీజ సాధినేని నాటకీకరణ చేసిన దీనికి కొల్లా రాధాకృష్ణ దర్శకత్వం వహించారు. నాటిక ప్రదర్శనలను ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, సర్పంచ్ దిమ్మల అప్పారావులు సంయుక్తంగా జ్యోతి వెలిగించి ప్రారంభించారు. కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ సూరిశెట్టి రాము, కళాకారులు కోనపల్లి రామ్మోహనరావు, టెక్కలి కొండలరావు, ముసిలినాయుడు, పెంటకోట వెంకట్, మళ్ల సంజీవరావు, సూరిశెట్టి కన్నారావు, పెంటకోట గిరిబాబు, కేఎం నాయుడు, కాండ్రేగుల జగ్గారావు, బోడకుర్తి గణేష్, ఆడారి అచ్చియ్యనాయుడు, ఆడారి కాశిబాబు తదితరులు పాల్గొన్నారు.

సృజనవాణి ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఇంటర్, డిగ్రీ తత్సమాన కోర్సుల్లో మెదటి సంవత్సర విద్యార్థులకు అవకాశం

మాడుగుల రూరల్: సృజనవాణి స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా కళాశాలల్లో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించనున్నట్టు సంస్థ ప్రతినిధి శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. చదువుపై ఆసక్తి వుండి, ఆర్థికంగా చదువుకోలేని ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్, డిప్లమో, నర్సింగ్, బీఈడీ, డీఈడీ, సోషల్ వెల్ఫేర్ తదితర కోర్సుల్లో మెదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ఈ నెల 20వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మౌఖిక, రాత పరీక్షతో పాటు ఆర్థి పరిస్థితి, ప్రతిభ ఆధారంగా అర్హుల్ని ఎంపిక చేయనున్నట్టు తెలిపారు. ఏటా 280మందికి పైగా విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తున్నట్టు పేర్కొన్నారు. చెగ్ ఇండియా(సీఎస్‌ఆర్) కంపెనీ ద్వారా గత ఐదేళ్ల నుంచి ఈ ఉపకార వేతనాలు అందిస్తున్నామన్నారు. పూర్తి వివరాలకు 7989947349, 9618074436 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

■ ఇంటర్ ఫెయిలా ? Don't worry. విద్యా సంవత్సరం వృథా కాకుండా ఇంటర్ పూర్తి చేసి, B.Sc. / BA / BBA లాంటి కోర్సుల్లో చేరు అవకాశం. వివరాలకు సంప్ర : 85019 62239, విజయవాడ [V- 1540]

■ MEDICAL-PG ANES 53 L, PAED 1.05 L, G.MED 1.5 L, G.SUR 80 L, OBG 1.40 L & etc, in very low package 3 installments. Cont immediately 8105365900, 9390755100. [H-784884]

Real Estate

FLAT FOR SALE

■ Luxury Flat for sale in Meghana Royal towers, Chinna waltair, near Kurupam circle. Call : 8977906699 for details. [WB-33256]

HOUSE FOR SALE

■ House for sale 565 Sq.yds 10,000 Sft Madhavadhara VUDA Colony, A to Z Real Estate Consultancy. Ph : 95421 56666 [V- 3349]

PLOT FOR SALE

■ ఫీనిక్స్ వ్యాలీ 70 ఎకరాలలో మీ ప్లాట్‌తో అగర్‌వుడ్, బర్డ్ కర్జూరం సొంతం చేసుకోండి. దేవరాపల్లి, గరిసింగ్, వైజాగ్. ఫోన్ : 83414 80629, 83319 08077 [V-7261]

■ భోగాపురం గుంపం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు 13 కి.మీ దగ్గరలో VMRDA అప్రూవ్ లే అవుట్‌లో ప్లాట్లు @ 8500/- P.S.Y. ఫోన్ : 83414 80629, 83319 08077 [V-7262]

TO - LET

■ విశాఖపట్నం : రామాటాకీస్ వద్ద ట్రిపుల్ బెడ్ రూం ఫ్లాట్ అద్దెకు ఇవ్వబడును. సంప్రదించాల్సిన నంబర్ : 70369 58126 [V-1528]

రియల్టీ సమాచారం కొరకు లాగాన్ కండి www.sakshi.com

Services

BUSINESS OFFER

■ వెస్టన్‌గ్లోబల్ ట్రేడర్స్ జీరో మార్కెట్ రిస్క్‌తో అత్యుత్తమ పెట్టుబడి ప్రణాళికలు ISO సర్టిఫైడ్ కంపెనీతో రోజువారి డబ్బు సంపాదించండి. ఫోన్ : 7288821115/1116. [HA-2742]

■ ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్&LED మిషిన్స్‌పై ప్రతి నెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం. ఫోన్ : 9310515624, 8800496710. [IA-093]

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 980]

■ బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. సంప్ర ✆ 70358 70359 [B-523]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 791958]

■ వృద్ధుల ఆశ్రమం, పెద్దల ఆసుపత్రి, వైద్యసేవలు, ఫిజియోథెరఫి మరియు మీ ఇంటివద్దకే సేవలు. మురళీనగర్. సెల్: 96404 28395 [V- 791957]

SEPTIC TANK CLEAN

■ (స్వచ్ఛభారత్ సెప్టిక్ క్లీన్) హైటెక్ మిషన్‌తో అతితక్కువ ఖర్చుతో ఎటువంటి దుర్వాసన, అసౌకర్యం లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 99883 39490, 91829 10245 [V-770450]

■ శ్రీ బాలాజీ GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగు పొరుగు వారికి ఎటువంటి దుర్వాసన, అసౌకర్యం లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 93838 [V-1512]

T.V. REPAIR

■ 93901 94160 SK ఎలక్ట్రానిక్స్ Enggచే. మీ ఇంటి వద్దనే TV, LCD, LED, A/C, ఫ్రిజ్, వాషింగ్ మిషన్స్, మైక్రొఓవెన్, అన్ని కంపెనీలు రిపేరు చేయబడును. 5 సం॥లు వారంటీ. [V-5271]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

Wanted

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి, పార్ట్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ ప్రతి రోజు రూ. 500 నుండి రూ. 600 వరకు సంపాదించే అవకాశం. డైలీ పేమెంట్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు సంప్ర : 9985782069. [A-3001]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉండి పార్ట్/ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 10,000- 15,000 వరకు సంపాదించే అవకాశం. ఫ్రీ బుక్‌లెట్ కొరకు. 9059509586 [G-782268]

■ అనకాపల్లి, యలమంచిలి, పరవాడ, అచ్యుతాపురంలో గల ITI ఇన్‌స్టిట్యూషన్స్‌లలో జాబ్ చేయుటకు ప్రిన్సిపాల్స్, టీచర్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్, టెలీకాలర్స్ Male / Female కావలెను. Qlf : డిగ్రీ, డిప్లొమో, బి.టెక్. ఫోన్ : 70820 15042, 98498 46814 [V-749923]

■ Wanted Vice Presidents, sr General Managers, dy general managers, asst general managers, min. 2 years exp. Salary + Inc. Ph : 70951 13789, 70938 19880 [V-9744]

■ ఫంక్షన్‌హాల్‌లో పనిచేయుటకు హౌస్ కీపింగ్ (ఆడమనిషి) కావలెను. మరియు గుమస్తాగా పనిచేయుటకు PM పాలెం కాలనీ, మధురవాడలలో నివాసం ఉంటున్నవారు మాత్రమే సంప్ర : రిటైర్డ్ అయిన వారికి ప్రాధాన్యత : 94918 35097, 99899 25097 [V-1536]

■ Wanted Telecallers, Marketing Executives, Managers, Financial Advisers. Ph : 79936 40075, 93464 10329 [V- 1537]

■ స్వయం ఉపాధి శిక్షణ తక్కువ పెట్టుబడితో ఇంటివద్దనే ఉంటు దీపారాధాన వత్తులు మరియు ప్యాకింగ్ చేస్తూ నెలకు 12వేలు నుంచి 25 వేలు ఉచిత ట్రైనింగ్ మరియు Cotton wicks mechines మరియు Raw మేటీరియల్ అమ్మబడును. ఫోన్ : 90804 27839, 90824 21867 [V-791793]

■ Wanted Telecallers (Female) For Digital Media Promotion Company Qlf : Any Degree / B.Tech Age : 23 to 30yrs Exp. Min One yr. Sal : 10k to 25k + incentives. Ph : 74164 05599, 99859 27377 [V-791956]

■ Encash valuable time into good income part time of full time and any time work. Financail freedom / time freedom. Details... Ph : 94932 44471, 93969 72239 [V-1714]

■ ప్రముఖ సంస్థలో పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్ (F), కంప్యూటర్ ఆపరేటర్ (F) & టెలికాలర్స్ (F) కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ఫోన్ : 99491 29054 [V-1713]

■ డైరెక్ట్ జాబ్స్ : ఆఫీస్ కొరకు రిసెప్షనిస్ట్, టెలీ కాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్, డెలివరీ బాయ్స్, మేనేజర్, మార్కెటింగ్ స్టాఫ్ కావలెను. జీతం : 15k to 25k. ఫోన్ : 90804 27839 [V-791798]

■ SBI లైఫ్‌లో అడ్వైజర్స్ / సేల్స్ మేనేజర్స్‌గా చేయుటకు M/F కావలెను. Qlf : 10th + & Rtd. ఎంప్లాయిస్, బిజినెస్ పర్సన్స్, హౌస్‌వైఫ్స్ PM. 15 - 30k. సంప్ర : 63029 77110 [V-1521]

■ రుషికొండ ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను మరియు ఎక్స్‌సర్వీస్ మెన్స్ కూడా కావలెను. PF, ESI కలదు, మంచి జీతం కలదు. ఫోన్ : 72078 98535, 86860 31666 [V- 9739]

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటి వద్దనే ఉంటూ పార్ట్ టైమ్ 1గం॥ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. 7702473949 [G-782252]

■ ఫ్లాష్... ఫ్లాష్...Harisree Housing Pvt Ltd లో పనిచేయుటకు కోర్, MLM, రియల్ ఎస్టేట్ లీడర్స్, టెలికాలర్స్ కావలెను. 83674 65555. [T-8244]

■ స్నేహ హోంకేర్ సర్వీస్ నందు పెద్ద వారికి సేవ చేయుటకు 24 Hr. ఇంటి, వంట పని, బేబీకేర్ టేకర్స్, అటెండర్ హెల్పర్స్, ఏజెంట్స్ స్త్రీ/పు కావలెను. జీ॥ 20-25 వేలు, ఫ్రీ రూం + మెస్ ఫ్రీ. సంప్ర॥ 8520900992, 9121722069 [Y-753127]

■ మీ ఇంటివద్దనే వుంటు మా కంపెని ఓల్డ్ రికార్డ్స్ చూసి న్యూ రికార్డ్స్ వ్రాయుటకు స్త్రీ/పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం:12000. ఫోన్: 8374272245 [G-105]

■ హైదరాబాద్‌లోని ఆస్థా హోంకేర్‌లో పని చేయడానికి 21-45వయస్సు గల M/F కేర్ టేకర్స్ / అటెండర్లు కావలెను. జీతం: 16-18వేలు, భోజనం, వసతి, ఇన్సూరెన్స్ కలవు. 6300813664 [G-1691]

■ ప్రహస్య బేబీకేర్ ఇంటి వద్ద ఉండి పిల్లలను, వృద్ధులను చూసుకోవడానికి, పనివారు కావలెను. జీతం: 15-20 వేలు, హైదరాబాద్. 9533909627, 9494071023 [H-784677]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోవడానికి వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ : 18K. ఏజెంట్స్ కమీషన్. 3K. Ph: 7569955551, 9848571888 [H-784903]


■ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో వర్క్ చేయుటకు కార్గో సూపర్‌వైజర్స్, హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ సూపర్‌వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లోడర్స్ అర్జెంట్‌గా కావలెను. జీ: 18,000/- to 30,000/-, Q: 5th to Any Degree రూం+భోజనం ఫ్రీ. 9642264336 [H-778904]

■ ప్రముఖ బ్యాంక్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ప్రదేశం : NAD పెదవాల్తేరు, అక్కయపాలెం (జనరల్), MVP Colony కూర్మనపాలెం (నైట్) సంప్ర. ✆ 91826 46763 [B-539]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.





- అద్దెకు
- అమ్మకం
- రియల్ ఎస్టేట్
- ఫర్నీచర్స్
- ఆటోమొబైల్స్
- కంప్యూటర్స్
- సర్వీసెస్
- కావలెను

మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి:

అనకాపల్లి : 9010546644
యలమంచిలి : 9951602901
చోడవరం : 9010210265
నర్సీపట్నం : 9010234557
పాడేరు : 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.325/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

క్లుప్తంగా

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి


మహిళలకు అవగాహన కల్పిస్తున్న బ్యాంకు మేనేజర్ వినోద్

అరకులోయ రూరల్: చొంపి పంచాయతీ కేంద్రంలో బుధవారం డ్వాక్రా సంఘ మహిళలకు రుణాల వినియోగంపై గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ వినోద్ అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రుణాలు సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు ఆర్థికాభివృద్ధి సాధించాలన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో సుమారు 771 శాఖల ద్వారా బ్యాంకు సేవలందిస్తుందన్నారు. బ్యాంకు ద్వారా స్వల్ప వడ్డీకి బంగారం రుణాలు, గృహ రుణాలు, వాహన రుణాలు అందిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సకాలంలో రుణాలు చెల్లించి సహకరించాలన్నారు. వెలుగు వీవో పార్వతి, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు


శరమండలో మహిళలకు ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

కొయ్యూరు: శరభన్నపాలెం పంచాయతీ దద్దుగుల, శరమండ గ్రామాల్లో బుధవారం వైద్య శిబిరాలు నిర్వహించారు. శరభన్నపాలెం ఎంఎల్‌హెచ్‌పీ అశ్విని, సహాయకులు వెంకన్న ఆయా గ్రామాల్లో వైద్య సేవలందించారు. అత్యంత మారుమూల ప్రాంతాల్లో వారు కనీసం ఐదు కిలోమీటర్లు నడిచి వెళ్లారు. గ్రామస్తులకు రక్తపరీక్షలు చేశారు. కాచిన నీటినే వినియోగించాలని, కలుషిత నీరు తీసుకోవద్దని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమతెరలు వినియోగించాలన్నారు. ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలన్నారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు


అయ్యప్పస్వామి వారికి పూజలు చేస్తున్న మాలధారులు

అడ్డతీగల: అడ్డతీగలలోని పవనగిరి క్షేత్రంలో కొలువైన అయ్యప్పస్వామి ఆలయంలో అయ్యప్ప మాలధారులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భజన చేశారు. మంత్ర పుష్పాలతో స్వామి వారిని పూజించారు. ఈ ప్రాంతంలో మరెక్కడా అయ్యప్ప స్వామి ఆలయం లేకపోవడంతో భక్తులు అయ్యప్ప మాలధారణ కోసం పవనగిరి క్షేత్రానికి తరలివస్తుంటారు. దీంతో అయ్యప్ప మాలధారులతో ఆలయం నిత్యం కళకళలాడుతోంది. స్వామి వారికి పూజలు చేసుకునేందుకు అనువైన ఏర్పాట్లు చేస్తున్నట్టు పవనగిరి క్షేత్రం వ్యవస్థాపకులు తణుకు వెంకటరామయ్య తెలిపారు.

నాడు-నేడు పనులకు భూమి పూజ


పనులకు భూమి పూజ చేస్తున్న స్థల దాత

ఎటపాక: లక్ష్మీదేవిపేట జీపీఎస్ పాఠశాలలో నాడు-నేడు ద్వారా చేపట్టనున్న అభివృద్ధి పనులకు బుధవారం భూమిపూజ చేశారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి వసుధ ఫౌండేషన్ స్థలాన్ని అందజేశారు. స్థల దాత రామకృష్ణంరాజు చేతుల మీదుగా నిర్మాణ పనులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఎంఈవో నీలి బాలరాజు, సర్పంచ్ వెంకటేష్, హెచ్ఎం శివశంకర్, విజయ్‌కుమారి, పీఎంసీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఐటీడీఏ పీవోకు వినతి

చింతూరు: విలీన మండలాల్లో నెలకొన్న వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బీజేపీ నాయకులు ఐటీడీఏ పీవో రామేశుకు వినతి పత్రం అందజేశారు. విలీన మండలాల్లో బీజేపీ చేపట్టిన పాదయాత్ర బుధవారం ముగింపు సందర్భంగా వారు ఐటీడీఏ పీవోను కలసి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వీఆర్ పురం మండలంలో వర్షాలకు కూలిపోయిన అన్నవరం వాగు వంతెన నిర్మాణం పూర్తిచేయాలని, పోలవరం ప్యాకేజీ త్వరగా ఇవ్వాలని, ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శి దొర, వెంకయ్య, రమణారెడ్డి, బొజ్జారెడ్డి, రమణమ్మ, దారయ్య తదితరులున్నారు.

ప్రకృతి సాగు..పంటలు బాగు

- ప్రకృతి వ్యవసాయంపై మక్కువ చూపుతున్న గిరిజన రైతులు
- జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది 42,585 ఎకరాల్లో పంటల సాగు
- జిల్లా పకృతి వ్యవసాయ ప్రభందకులు మోహనరావు


ఊర్లకులపాడులో సేంద్రియ కషాయం తయారుచేస్తున్న రైతులు, పర్యవేక్షిస్తున్న సిబ్బంది


పంట సాగుపై రైతులకు సూచనలిస్తున్న మోహనరావు

రాజవొమ్మంగి: జీరో బడ్జెట్ నేచరల్ ఫార్మింగ్(ప్రకృతి వ్యవసాయం)పై రైతులు ఆసక్తి పెంచుతున్నారు. రసాయన ఎరువులకు దూరంగా గోవుల సహాయంతో బీజామృతం, జీవామృతం, సూపర్ జీవామృతం వినియోగించి ఫలసాయాన్నిచ్చే పంటలు సాగు చేస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా వ్యాప్తంగా ఈ ఖరీఫ్‌లో 42,585.22 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో రైతులు వివిధ పంటల సాగు చేపట్టారని జిల్లా పకృతి వ్యవసాయ ప్రబంధకులు (డీడీఏ/ డీపీఎం ఏపీ. సీఎన్ఎఫ్) మోహనరావు తెలిపారు. ప్రకృతి సాగుకు సంబంధించి పలు వివరాలను ఆయన 'సాక్షి'కి తెలిపారు. కమ్యూనిటి నేచరల్ ఫార్మింగ్ అనే బృహత్తరమైన కార్యక్రమం జిల్లాలోని 22 మండలాల్లో, 271 గ్రామ పంచాయతీల్లో, 197 రైతు భరోసా కేంద్రాల పరిధిలో అమలవుతోందన్నారు. 46,198 మంది రైతులు ఈ ప్రకృతి వ్యవసాయ పద్ధతులకు ఆకర్షితులై ఆరోగ్యకరమైన పంటలు పండిస్తున్నట్టు తెలిపారు.రసాయన ఎరువుల వినియోగంతో ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా పంట భూసారం తగ్గిపోతోందని, పర్యావరణానికి తీరని నష్టం జరుగుతుందన్నారు. సేంద్రియ సాగుతో రైతులు తక్కువ ఖర్చుతోనే మంచి లాభాలు పొందవచ్చన్నారు. ప్రస్తుతం మార్కెట్ సేంద్రియ సాగుతో చేసిన పంటలకు మంచి డిమాండ్ ఉందన్నారు. ప్రకృతి సాగుతో లాభాలు బాగుంటాయన్నారు. సాగు భూమిలో సేంద్రియ కర్బన్ శాతాన్ని పెంచేందుకు ఒకే రకమైన పచ్చి రొట్ట పైరు వేయడమే కాకుండా వివిధ జాతుల పంటలు వేయడాన్ని నవధాన్యసాగుగా పేర్కొంటారని చెప్పారు. రైతు భరోసాకేంద్రాల ద్వారా పొందిన కట్టెజనుము, పిల్లిపెసర, జీలుగు విత్తనాలతో నవధాన్యాల సాగుపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

ప్రత్యామ్నాయ యాజమాన్య పద్ధతులు

భూమిలో రసాయన ఎరువులకు బదులు ఘన జీవామృతం వేయడం, ద్రవజీవామృతం పిచికారీ చేయడం ద్వారా భూసారాన్ని పెంచుకొనే విధానాలు రైతులకు వివరిస్తున్నారు. బీజామృతంతో విత్తనశుద్ధి, తెగుళ్ల, చీడపీడల నివారణకు పసుపు, తెలుపు పళ్లాలు, లింగాకర్షక బుట్టలు అందజేస్తున్నారు. పొలాల సరిహద్దులో ఎర పంటలు కోసం ఎస్2ఎస్ కిట్లు పంపిణీ చేస్తున్నారు. గింజ నాణ్యత పెంచేందుకు ఉపయోగపడే నీమాస్త్రం, పేడ, ఆవు మూత్రంతో ఇంగువ కలిపి ద్రావణం తయారీ, ఆగ్నాస్త్రం, జిల్లేడు ద్రావణం వినియోగంపై రైతులకు శిక్షణ ఇస్తున్నారు.

టీటీడీకు పసుపు, మిరియాలు

జిల్లా నుంచి టీటీడీకు సేంద్రియ వ్యవసాయ పద్ధతుల్లో పండించిన పసుపు, మిరియాలు సరఫరా చేసేందుకు ఒప్పందం కుదిరినట్టు డీపీఎం మోహనరావు చెప్పారు. ఈ ఏడాది 57 టన్నుల పసుపు, 42.04 టన్నుల మిరియాలు సరఫరా చేసేందుకు ఆర్‌వైఎస్ఎస్ ఒప్పందం జరిగినట్టు తెలిపారు. జిల్లాలో అనేక గ్రామాల్లో రసాయన రహిత కూరగాయల సాగు విస్తృతంగా పెరిగిందన్నారు. రైతులను కిచెన్‌గార్డెన్స్ (పెరటితోటలు) పెంపకంపై ప్రోత్సాహంతో మంచి ఫలితాలు సాధించామన్నారు. ప్రకృతి సేద్యం ద్వారా ఏడాదంతా పంట పండించే విధంగా రైతులను సిద్ధం చేస్తున్నామన్నారు.

పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలి


మాట్లాడుతున్న ఎంపీపీ ఉషారాణి

అరకులోయ రూరల్: మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో ఎంపీపీ ఉషారాణి బుధవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించినట్టు చెప్పారు. పార్టీ మరింత బలోపేతమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. గ్రామ సమస్యలు తెలుసుకొని, పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు సక్రమంగా అమలు జరిగేలా చూడాలని కోరారు. వైస్ ఎంపీపీలు రామన్న, సుమాంజలి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి శ్రీను, సర్పంచ్‌లు భాస్కర్, సుస్మిత, కళావతి, సుభద్ర, ఎంపీటీసీ సభ్యులు లలితకుమారి, సీత, రామచందర్, శత్రుగన్, రాములమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్‌స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు


బోర్నగూడెం బాలుర ఆశ్రమోన్నత పాఠశాల

రాజవొమ్మంగి: ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి, ఇంటర్మీడియేట్ చదువుకోవాలనుకొనే వారు ఈనెల 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని బోర్నగూడెం హెచ్‌ఎం ఎర్రాశాస్త్రి, కో-ఆర్డినేటర్ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 విద్యాసంవత్సరం నుంచి బోర్నగూడెం బాలుర ఆశ్రమోన్నత పాఠశాలను ఓపెన్ స్కూల్ స్టడీసెంటర్‌గా ఏర్పాటుచేస్తూ డీఈఓ డాక్టర్ రమేష్ ఆదేశాలు జారీ చేశారన్నారు. పదవ తరగతిలో అడ్మిషన్ల కోసం 14 సంవత్సరాల వయస్సు నిండాలన్నారు. పది, ఇంటర్మీడియేట్‌లను ఒకే ఏడాదిలో పూర్తి చేయవచ్చన్నారు. ఓపెన్ స్కూల్‌లో ఉత్తీర్ణత పొందిన వారు కాంపిటేటివ్ పరీక్షలు, ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకొనేందుకు అర్హులుగా పేర్కొన్నారు. పాఠశాలల నుంచి డ్రాపౌట్ అయిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 9441475145, 6304173647లో సంప్రదించవచ్చన్నారు.

చింతపల్లి రూరల్: ఓపెన్ స్కూల్ ద్వారా నిర్వహించనున్న పది, ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు పెదబరడ ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం ఎం.కె.బాలన్న ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు 6281680012, 6281817420 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

నేడు గ్రామాల్లో గడప గడపకు

గంగవరం : లక్కొండ సచివాలయం పరిధిలో దొరమామిడి, పెదగార్లపాడు, చినగార్లపాడు గ్రామాల్లో గురువారం మధ్యాహ్నం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో బి.శ్రీనివాసులు చెప్పారు. కార్యక్రమంలో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొంటారని స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు విధిగా హాజరు కావాలన్నారు. మండలంలోని జరిగే ఎమ్మెల్యే ధనలక్ష్మి పర్యటన విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి రఘునాథ్ ఒక ప్రకటనలో కోరారు. పార్టీ శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

నేడు సీకరిలో...

అరకులోయ రూరల్: పెదబయలు మండలం సీకరి పంచాయతీలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పార్టీ వర్గీయులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ పాల్గొంటారని, పార్టీశ్రేణులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఇంటింటికీ కుళాయిల ఏర్పాటు


మాట్లాడుతున్న ఎంపీపీ అనూషాదేవి

చింతపల్లి: జల్‌జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికీ తాగు నీటి కుళాయిలు ఏర్పాటు చేస్తామని ఎంపీపీ కోరాబు అనూషాదేవి అన్నారు. కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ మండలంలోని 208 గ్రామాల్లో రూ.16.37 కోట్లతో జల్‌జీవన్ మిషన్ ద్వారా తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. 26 పథకాలు సోలార్ ద్వారా, 25 పథకాలు రూ.5 లక్షలలోపు నిధులతో చేపడుతున్న పనులు సర్పంచ్‌ల ఆధ్వర్యంలో చేపట్టనున్నట్లు ఆమె తెలిపారు. మిగిలిన 157 పనులు టెండర్ ప్రక్రియ ద్వారా చేపడతామన్నారు. గిరిజనులకు రక్షిత తాగునీరు అందిస్తామన్నారు. గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పనుల్లో ప్రజల భాగస్వామ్యం అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు బాలయ్య, ఎంపీడీవో సీతయ్య, సర్పంచ్ పుష్పలత, ఈవోపీఆర్డీ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో సీడీపీవో తనిఖీ


అంగన్‌వాడీ కేంద్రంలో ప్రీ స్కూల్ పిల్లలతో సీడీపీవో సంధ్యారాణి

రంపచోడవరం : రంపచోడవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని గల దామనపల్లి, వీఆర్ పాలెం, వెలగపల్లి అంగన్‌వాడీ కేంద్రాలను రంపచోడవరం సీడీపీఓ సంధ్యారాణి బుధవారం తనిఖీ చేశారు. రికార్డులు, స్టాకు పరిశీలించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ పోషణకిట్లు పంపిణీ, ప్రీ స్కూల్ బోధన అమలుతీరును అడిగి తెలుసుకున్నారు. కేంద్రాల ద్వారా సక్రమంగా పోషకాహారం అందజేయాలని ఆదేశించారు. కేంద్రాల్లోని గర్భిణులు, బాలింతలతో మాట్లాడారు. ఆరోగ్యభద్రతపై పలు సూచనలిచ్చారు. ఆయా కేంద్రాల పనితీరు, నిర్వహణపై సీడీపీవో సంధ్యారాణి సంతృప్తి వ్యక్తం చేశారు.

మండలానికి రెండు భూ సర్వే టీమ్‌లు

రాజవొమ్మంగి: సమగ్ర భూ సర్వేకు సంబంధించి మండల వ్యాప్తంగా సర్వే జరిపేందుకు బుధవారం ప్రైవేట్ సంస్థకు చెందిన రెండు టీంలు వచ్చినట్టు తహసీల్దార్ వై.వి.సుబ్రహ్మణ్యాచారి తెలిపారు. చెరకుంపాలెం, జీలుగులపాడు, పెదగర్రంగి గ్రామాల్లో సర్వే చేపడతారన్నారు. ప్రతి పట్టాదారుకు శాశ్వత భూమి హక్కు పత్రాలు అందజేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం అన్నారు. భూయజమానికి చెందిన భూమికి జీయో మ్యాప్ ముద్రించిన శాశ్వత భూహక్కు పత్రాన్ని అందజేస్తామన్నారు. తొలివిడతగా మండలంలో ఇంత వరకు భూమి రీసర్వే జరుగని మూడు గ్రామాలను గుర్తించామని, ఆయా గ్రామాల్లో గురువారం సర్వే జరుగుతుందన్నారు. 516 ఈ జాతీయ రహదారి పనులకు అవసరమైన మెటల్ క్వారీని స్థానిక అటవీశాఖ అధికారులతో కలిసి పరిశీలించినట్లు ఆయన చెప్పారు. రాజమహేంద్రవరం నుంచి గంగవరం, అడ్డతీల, రాజవొమ్మంగి మండలాల మీదుగా కాకరపాడు వరకు జరుగుతున్న జాతీయ రహదారి రోడ్డు పనులకు అవసరమైన మెటల్‌కోసం ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో ఒక కొండను గుర్తించినట్టు చెప్పారు. జడ్డంగి శివారున అమీనాబాద్ వెళ్లే మార్గంలో రెవెన్యూశాఖకు చెందిన 2.5 హెక్టార్ల విస్తీర్ణం గల ఒక కొండ సర్వే జరిగిందని, నివేదికను ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.

సమయపాలన తప్పనిసరి


సచివాలయ సిబ్బందికి సూచనలిస్తున్న ఎంపీడీవో మేరీరోజ్

కొయ్యూరు: బంగారంపేట, అంతాడ గ్రామ సచివాలయాలను ఎంపీడీవో మేరీరోజ్ బుధవారం సందర్శించారు. రికార్డులు తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ గ్రామ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని సూచించారు. స్పందనలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ పథకాల సక్రమంగా అమలు, అర్హులందరికీ పథకాలు అందేలా చూడాలని సూచించారు. ఈవోపీఆర్డీ నాయుడు ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి


అరకులోయలోని మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఉషారాణి


డుంబ్రిగుడులోని సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ ఈశ్వరి


అరకులోయ రూరల్: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రంజపల్లి ఉషారాణి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ కృషి చేయాలన్నారు.గత సర్వసభ్య సమావేశంలో తీర్మానించిన తాగునీరు, రహదారులు, డ్రైనేజీల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించినట్టు చెప్పారు. గ్రామాల్లో సంక్షేమ పథకాల అమలుపై స్థానిక ప్రజాప్రతినిధులు పర్యవేక్షించాలన్నారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్షణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ వేణుగోపాల్ చెప్పారు. ఐటీఐ నుంచి యండపల్లివలస వరకు రూ.15కోట్లతో చేపడుతున్న రోడ్డు పనుల్లో నాణ్యత లోపించిందని ఎంపీటీసీ అభ్యర్థి ఆనంద్‌కుమార్ ఆరోపించారు. ఫుట్‌పాత్‌ల నిర్మాణ పనులు పూర్తికాకుండా శిథిలావస్థకు చేరాయని, అధికారుల పర్యవేక్షణ లేదని, దీనిపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేష్, ఎంఈవో భారలిరత్నం, వైస్ ఎంపీపీలు రామన్న, సుమాంజలి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో ప్రజాప్రతినిధులను భాగస్వాములు చేయండి

డుంబ్రిగుడ: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బాక ఈశ్వరి అధ్యక్షతన బుధవారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులపై స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు. మండల వ్యాప్తంగా తాగునీటి పథకాలపై పూర్తి స్థాయిలో సమగ్ర వివరాలు అందించాలని అధికారులకు ఆదేశించారు. గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశానికి గైర్హాజరైన అధికారులపై కలెక్టర్ ఫిర్యాదు చేస్తామన్నారు. అధికారులు సమావేశానికి హాజరైతేనే అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై చర్చ జరుగుతుందని, పరిష్కారమవుతాయన్నారు.

జెడ్పీటీసీ సభ్యురాలు జానకమ్మ, వైస్ ఎంపీపీలు ఆనంద్, లలిత, ఎంపీడీవో నగేష్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పంచాయతీలకు నిధులు కేటాయించాలని కోరుతూ పలువురు సర్పంచ్‌లు సమావేశాన్ని బహిష్కరించారు. ప్లకార్డులతో నిరసన తెలిపారు. మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు హరి మాట్లాడుతూ 14, 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయాలన్నారు. సర్పంచ్‌లు సునీత, వెంకటరావు, కొములు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జలపాతం అందాలు కనువిందు



హుకుంపేట: మండలంలోని తీగలవలస పంచాయతీ ఓలుబెడ్డా గ్రామ సమీపంలో హుండి జలపాతం కనువిందు చేస్తోంది. ఈ ప్రాంతంలో గొడుగురాయి, గుడ్డిగుమ్మి జలపాతాలు పర్యాటక ప్రాంతాలుగా గుర్తింపు పొందాయి. ప్రముఖ పర్యాటక ప్రాంతం జెండా కొండా (సీతమ్మ పర్వతం) సమీపంలో ఉన్న హుండీ జలపాతం ఉంది. ప్రకృతి అందాలతో కనువిందు చేస్తున్న ఈ జలపాతం ప్రత్యేకంగా ఆకట్టుకుంటుంది.

మెగా జాబ్‌మేళాకు దరఖాస్తులు

చింతపల్లి : విజయవాడలో ఈనెల 18న నిర్వహించనున్న మెగా జాబ్‌మేళాకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.బ్రహ్మాచారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, జవహర్ నాలెడ్జ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జాబ్‌మేళాలో వివిధ సంస్థలు పాల్గొంటున్నాయని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయని, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు విద్యార్హత పత్రాలతో పాటు పాస్‌పోర్టు సైజు ఫోటులతో ఈనెల 17వ తేదీలోగా కళాశాలలో తమను సంప్రదించి దరఖాస్తులు అందజేయాలని కోరారు.

ఘనంగా కనకదుర్గమ్మ ఊరేగింపు


కనకదుర్గ అమ్మవారి ఊరేగింపులో భక్తులు

అడ్డతీగల: అడ్డతీగలలోని కనకదుర్గమ్మ అమ్మవారిని బుధవారం డప్పు వాయిద్యాల మధ్య బాణాసంచా కాల్పులతో భారీ ఊరేగింపు నిర్వహించారు. శరన్నవరాత్రులు అమ్మవారికి కుంకుమార్చనలు ఇతరత్రా పూజాదికాలు జరిపారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి నుంచి వచ్చిన ప్రత్యేక బ్యాండ్ బృందం భక్తి గీతాల ఆలపన, బాణాసంచా పేలుళ్ల నడుమ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. బియ్యం, నిత్యావసర సరకులు సమర్పించుకున్నారు. అమ్మవారికి అన్నసంతర్పణ నిర్వహణ కోసం భక్తులు నిత్యావసరాలు సమర్పించం ఆనవాయితీగా వస్తుంది. ఆలయ నిర్వాహక కమిటీ కన్వీనర్ రామచంద్రరావు, సభ్యులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

సమస్య పరిష్కారమయ్యేనా!

- వట్టిగెడ్డ కాలువ ఉధృతితో నిలుస్తున్న రాకపోకలు
- వంతెన ఎత్తు పెంచకపోవడంతో అవస్థలు


ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువ మీదుగా ప్రయాణిస్తున్న బస్సు

కొయ్యూరు: తరచూ వట్టిగెడ్డ ఉధృతితో ప్రధాన రహదారిపై రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. గడచిన పదేళ్లుగా ఈ సమస్యతో స్థానికులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సింగవరం ఐటీడీఏ కాలనీ వద్ద ఎప్పుడో నిర్మాణం చేసిన ఎత్తు తక్కువగా ఉన్న వంతెన నుంచి ఈ కాలువ వెళ్తుంది.దీని ఎత్తును పెంచి మరో వంతెన ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నా గడచిన దశాబ్దంగా ఎవరు పట్టించుకోలేదు. వర్షాలు కురిస్తే వంతెన పై నుంచి నీరు వచ్చేస్తుంది.ఏకంగా రెండు నుంచి మూడు గంటల పాటు రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీని ఎత్తున రెండుమీటర్ల వరకు పెంచితే కాలువ ఉధృతంగా వచ్చినా రాకపోకలు సాగుతాయి. ఇప్పుడు అంచనాల ప్రకారం అక్కడ కొత్త వంతెన నిర్మాణం చేయాలంటే రూ.50లక్షలు దాటి ఉంటుందని ఆర్అండ్‌బీ అధికారులు చెబుతున్నారు. గతంలో కాకరపాడు వంతెనతో పాటు ఇక్కడ కూడా వంతెన నిర్మాణానికి నాడు ప్రతిపాదించారు. నిధులు రాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

వైఎస్సార్‌సీపీ నేత చొరవతో గుంతల పూడ్చివేత


పనులు పర్యవేక్షిస్తున్న నేత సూర్యనారాయణ

అనంతగిరి: గుమ్మకోట పంచాయతీ భీమవరం గ్రామ సమీపంలోని నిర్మించిన వంతెన ఆనుకొని ఉన్న రహదారి ఇటీవల కురిసిన వర్షాలకు గుంతలు ఏర్పడి బురదమయంగా మారింది. వాహనచోదకులు ఇబ్బందులు పడి ప్రమాదాల బారిన పడ్డారు. దీంతో భీమవరం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ సూర్యనారాయణ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పొక్లెయిన్ ద్వారా గుంతల పూడ్చివేత పనులు చేయించి, సమస్య పరిష్కరించారు. స్థానికులు, వాహనచోదకులు ఆయనను అభినందించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాడేరు డివిజన్ :
9010973030, 9010234557
Office mail : sakshiadvtvsp@gmail.com